


సూర్య

దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 30 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 8




# నేడు రేగొండ జన జాతరకు సీఎం రేవంత్ రాక

- బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జన సమీకరణకు పార్టీ నాయకుల కసరత్తు
- సభకు లక్షలాదిగా తరలిరావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపు

2 లో







# మోదీ పాలనలోనే భారత్ గొప్పగా అభివృద్ధి

- మూడవ సారి పీఎం మోడీనే
- ఇండియా కూటమిలోని నాయకులంతా జైల్లోనే
- అభివృద్ధిలో బీఆర్ఎస్,కాంగ్రెస్ విఫలం
- బిజెపి ఎంపీఅభ్యర్థి సీతారాంనాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా



మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29,మేజర్ న్యూస్ (సూర్య): ప్రధాని మోదీ పాలనలో భారత్ గొప్పగా అభివృద్ధి చెందిందని, దేశంలో మూడోసారి ప్రధానిగా బీజేపీ నుంచి నరేంద్ర మోదీయే ఉంటారని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ మిగతా 2లో..

## గులాబీల జెండలే రామక్క

# తొర్రూరుకు కేసీఆర్ వచ్చనే రామక్క

### తొర్రూర్ రోడ్డు షోలో కెసిఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : సోమవారం సాయంత్రం 6 గంటలకు వరం గల్ నుండి ఖమ్మం వెళ్లే దారిలో పాలకుర్తి నియోజ కవర్గం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు బస్సు యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తొర్రూర్‌కు మిగతా 2లో..



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



2 లో



## నేడు రేగొండ జన జాతరకు

# సీఎం రేవంత్ రాక



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 29 మేజర్ న్యూస్: రేగొండలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నిర్వహించనున్న జన జాతర బహిరంగ సభకు మధ్యాహ్నం3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. సభ విజయవంతానికి ముఖ్య నేతలందరూ కసరత్తు చేస్తున్నారు. జన జాతర ప్రాంగాణంలో ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే జనజాతర బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి చేశామని, సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సరేఖ, ధనసరి అనసూయ సీతక్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఏఐసీసీ ఇంచార్జీ దీపాదాస్ మున్షి, జాతీయ నాయకులు రోహిత్ చౌదరి తో పాటు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలిరావాలని అన్నారు. ప్రధాని మోదీని ఓడించి, రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఎంపీడీవో పరమర్శ



పర్వతగిరి( ఏప్రిల్ 29) సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీలో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న కందికట్ల రామచందర్ 28-04-2024 మధ్యాహ్నం మరణించాడు గత పది రోజులుగా కిడ్నీ లివర్ సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు మృతుడు క కుటుంబానికి పర్వతగిరి మండల ఎంపీడీవో మాలోతు శంకర్ పార్థివ దేహానికి పుష్పగుచ్చం వేసి నివాళులర్పించారు.శోకసంద్రమైన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారుఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ఎంపీ ఓ శ్రీ పాక శ్రీనివాసులు నారాయణపురం గ్రామ ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి చిరంజీవి , మాజీ సర్పంచ్ రామ్మోహన్ పాల్గొన్నారు. నారాయణపురం ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ బి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలనలోనే భారత్ గొప్పగా అభివృద్ధి




మొదటి పేజీ తరువాయి..

ప్రకాష్ (జేపీ)నడ్డా అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ గెలుపును కాంక్షిస్తూ మానుకోట లో భారీ బహిరంగ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జేపీ నడ్డా హాజరై ప్రసంగించారు.అనేక ఏళ్లుగా సమస్యాత్మకంగా ఉన్న అయోధ్యలో ప్రధాని మోదీ కఠోర దీక్షతో శ్రీరామమందిరాన్ని నిర్మించారన్నారు. ఇండియా కూటమిలోని పార్టీ నాయకులు అవినీతి ఆరోపణలతో జైల్లో ఉన్నారని చెప్పారు.కాంగ్రెస్ పాలనలో అవినీతి నిండిపోయేదని, బీజేపీ అధికారంలోకి వచ్చాక అవినీతి రహిత పాలన సాగుతోందని పేర్కొన్నారు. ఇండియా కూటమిలోని ముఖ్యమంత్రులు సొరెన్, కేజ్రీవాల్లు జైల్లో ఉన్నారని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ.నడ్డా విమర్శించారు. అలాంటి పార్టీలతో ఏర్పడ్డ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పాలన ఏవిధంగాఉంటుందో అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నరేంద్రమోదీ పాలనలో భారత్ ఖ్యాతి పెరిగిందని, దేశానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు లభించిందని వివరించారు. మళ్లీ ప్రధానిగా మోదీ ఉండాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. తెలంగాణను అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్లు విఫలం చెందాయని విమర్శించారు. బీజేపీ హయంలో వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టడంతో పాటు అనేక రైల్వేస్టేషన్ల ఆధునీకరణకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. మానుకోటను కూడ ఆదర్శ రైల్వేస్టేషన్గా తీర్చిదిద్దిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పదేళ్ల పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు జాతీయ రహదారులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ.నడ్డా అన్నారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ మీదుగా భద్రాచలం వరకు జాతీయ రహదారి నిర్మించడంతో పాటు పార్లమెంటరీ నియోజకవర్గ కేంద్రంలో హైదరాబాద్ తరహాలో పాస్పోర్టు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోదీదని చెప్పారు. ప్రసిద్ధ రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు నివ్వడంతో పాటు జాతీయ గిరిజన యూనివర్శిటీని ములుగులో ఏర్పాటు చేసి సమ్మక్క-సారలమ్మల పేరిట నామకరణం చేయడం జరిగిందన్నారు. మానుకోట పార్లమెంట్ నియోజకవర్గంలో ఏకలవ్య రెసిడెన్షియల్, కేంద్రీయ విద్యాలయా ఏర్పాటు చేస్తామన్నారు.కురవి ఏకలవ్య పాఠశాల ఉందని, బయ్యారం ,గుర్తుర్, కొత్తగూడా, లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జేపీ నడ్డాను భారీ గజమాలతో సన్మానించారు.ఈ సమావేశంలో ఎంపీ లక్ష్మణ్, మానుకోట ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్, జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్రెడ్డి, క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు, కిసాన్సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి, ఎడ్ల అశోక్రెడ్డి, జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వర్రావు, మాజీ ఎంపీ చాడ సురేష్రెడ్డి, యాప సీతయ్య, వద్దిరాజు రాంచందర్రావు, చీకటి మహేష్గౌడ్, మోసంగి మురళి, సింగారపు సతీష్, భూక్య సంగీత, వెంకటనారాయణరెడ్డి, శ్రీనివాస్రెడ్డి జైపాల్రెడ్డి, నాళ్ల రమేష్ పాల్గొన్నారు.

## గులాబీల జెండలే రామక్క,

## తొర్రూరుకు కేసీఆర్ వచ్చనే రామక్క

మొదటి పేజీ తరువాయి..

వచ్చిన సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కెసిఆర్ కు తరలి వచ్చిన భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకుల అందరి తొ కలిసి కెసిఆర్ కు స్వాగతం పలికినారు. బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులను కార్యకర్తలను కేసీఆర్ అభివాదం చేసి తనపై ఉన్న నమ్మకంతో వచ్చిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపినారు. పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అందరిని కోరినారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పథకం హామీలు అమలు చేయకున్నా అసెంబ్లీలో ప్రజల పక్షాన కొట్లాడి ప్రజలకు అన్ని పథకాలు అందేలా చూస్తామని పార్లమెంటులో తెలంగాణ తరపున కొట్లాడే పార్లమెంట్ సభ్యులు ఉండాలంటే భారత రాష్ట్ర సమితి అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరినారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, తొర్రూర్ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, తొర్రూర్ యువ నాయకులు చకిలేల. మణిరాజ్ , తొర్రూర్ పెద్దవంగర రాయపర్తి మండలాల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు తొర్రూర్ టీ సెంటర్ వద్ద నాయకులతో కలిసి టీ తాగి కేసీఆర్ ఖమ్మం బయలుదేరి వెళ్ళినారు



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారం చూపాలి

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జయశం కర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 18దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవితను గెలిపిద్దాం



### ప్రజలందరు ఆలోచించండి... రేషన్ కార్డ్స్ ఇచ్చారా
### ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారా... కరెంట్ 24 గంటలు ఉన్నుందా
### గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చింది కెసిఆరె
### వరి ధాన్యానికి బోనస్ క్వింటాకు 500 రూపాయలు ఇచ్చారా
### బీసీలకు పోడు భూముల పట్టాలు సిద్ధం చేసింది కేసీఆరే
### నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి



ఖానాపూర్ ఏప్రిల్ 29, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలం పాకాల అశోక్ నగర్, దబ్బీర్ పేట గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరఓఎఫ్ఆర్ చట్టానికి అనుగుణంగా పోడు భూములను, భూములు లేని గిరిజనులకు పట్టాలు చేసి ఇచ్చారు మన కేసీఆర్,బీసీలకు కూడా పోడు భూముల పట్టాలు చేయడానికి అందరూ అధికారుల సర్వే చేయించి సంతకాలు చేసి సిద్ధంగా ఉన్నాయి గిరిజనేతరులకు పోడు భూములను పట్టాలు చేసి ఇవ్వడానికి ఈ భారతదేశంలో ఆర్ఓఎఫ్ఆర్ చట్టానికి అనుగుణంగా ఆన్లైన్ కార్యక్రమాన్ని తలపెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఏకైక వ్యక్తి కేసీఆర్.పండించిన వరి ధాన్యానికి బోనస్ కింద క్వింటాల్ కు 500 రూపాయలు ఇస్తానన్న దొంతి మాధవరెడ్డి ఇప్పుడు దబ్బీర్ పేట గ్రామానికి వచ్చి మహిళలను ఓట్లు ఎలా అడుగుతాడు.డిసెంబర్ 9న రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వచ్చి రైతులను ఓట్లు అడుగుతాడు.కాబట్టి నియోజకవర్గ ప్రజలారా ఆలోచించండి. మళ్లీ మోసపోకండి.పరిపూర్ణమైన అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మాలోత్ కవితకి మీ ఓటు వేయాలని కో.

## ప్రమాదవశాత్తు గాయపడిన కాంగ్రెస్

### జిల్లా కార్యదర్శి ఉమ్మగోని ఐలయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్



ఇనుగుర్తి ఏప్రిల్29 మేజర్ న్యూస్ ( సూర్య): పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిమిత్తం ఇనుగుర్తి మండల కేంద్రానికి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ ప్రచార నిమిత్తం వచ్చిన సందర్భంగా కలిసేందుకు వెళ్లి వస్తున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఉమ్మగోని ఐలయ్య మూలస్తంభం వద్ద ప్రమాదవషాత్తు ద్విచక్ర వాహన ప్రమాదంలో చేతి ఎముక విరిగి గాయపడగా కుటుంబ సభ్యులు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డా. గోపీలాల్ కు చెందిన సిద్దార్థ అస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారని తెలిసి హుటాహుటిన అస్పత్రికి చేరుకొని ఎమ్మెల్యే డా. మురళీనాయక్ ఉమ్మగోని ఐలయ్యను పరామర్శించి,డాక్టర్ తో పరిస్థితి గూర్చి వివరాలు తెలుసుకొని దగ్గరుండి చికిత్స అందించి తమ కాంగ్రెస్ నేతలపై తనకున్న గౌరవాన్ని చాటారు.స్వతహాగా కల్లుగీత వృత్తి చేసుకుని ఇంటిని పోషించే ఉమ్మగోని ఐలయ్యకు తానున్నానని ఎలాంటి సమస్య ఉన్నా తనకు నేరుగా ఫోన్ చేయమని చెప్పి అభయం ఇచ్చారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో అలుపెరుగని ప్రచారంలో నిమగ్నమై ఉన్న ఎమ్మెల్యే తనకోసం వీలు కల్పించుకొని వచ్చి పరామర్శించడం చాలా గొప్ప విషయం అని ఎమ్మెల్యేకు ఉమ్మగోని ఐలయ్య గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



గణపురం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రం సమీపంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల మల్లేష్ యాదవ్ ఉమ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన మల్లేష్ యాదవ్ ఉమ దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



గీసుగొండ ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్ సూర్య ) మండలకేంద్రానికి చెందిన చినగారి రాజు అనే వ్యక్తి తీవ్ర కిడ్నీవ్యాధితో బాధపడుతూ, శనివారం రాత్రి నిమ్స్ ఆస్పత్రిలో మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో మృతుని అంత్యక్రియల నిర్వహణకు సహాయార్థం, గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మినారాయణ మానవత్వంతో స్పందించి పంపిన రూ5000/-ల నగదు సహాయాన్ని పంపగా, అట్టి నగదును మాజీసర్పంచ్ దౌడు బాబు మరియు గీసుకొండ సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ కలిసి మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు పోలీసు కానిస్టేబుల్ చినగారి రాజు, మేకల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయానికి మకర తోరణం బహూకరణ



గణపురం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం గ్రామం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి లక్ష్మారెడ్డిపల్లి వాస్తవ్యులు రామిడి కోమలాదేవి ప్రకాష్ రెడ్డి దంపతులు, కొడుకు కోడలు రామిడి సునీత అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మకర తోరణం బహూకరించారు. ఈ సందర్భముగా గౌడ సంఘం అధ్యక్షులు పబ్బ సదయ్య గౌడ్, ఆలయ చైర్మన్ మారగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రామిడి కోమలాదేవి ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు బైరగాని కుమారస్వామి గౌడ్, చుక్క రవి గౌడ్, మార్క గోపాల్ గౌడ్, పబ్బ శేఖర్ గౌడ్, పబ్బ కుమార్ గౌడ్, పబ్బ రమేష్ గౌడ్, పబ్బ రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కులమతాల మధ్య బిజెపి చిచ్చు పెడుతుంది

### పదేళ్లుగా తెలంగాణ ప్రజలను పీడించిన టిఆర్ఎస్
### 3 లక్షల మెజార్టీతో గెలుపు ఖాయం
### కోమటిపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం

ఇనుగుర్తి ఏప్రిల్ 29 మేజర్ న్యూస్( సూర్య): దేశంలో భారతీయ జనతా పార్టీ కులమతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే పద్ధతి కోమటిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం అవలంబించుకుందని అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు పరం చేసిన ఘనత బిజెపి పార్టీదేనని వారు ఎద్దేవా చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఇచ్చిన హామీని మరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగంలో ఇప్పటికి 60 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో పుస్తెలు అమ్ముకొని జీవనం సాగించే పరిస్థితి తెచ్చారన్నారు.



తెలంగాణలో రాజరిక పాలన చేసిన కేసీఆర్ అధికారం పోయిన తర్వాత బయటకు వచ్చి తిరుగుతున్నాడన్నారు. టిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, రెండు పార్టీలు ఒకటే అన్నారు. పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయినటువంటి మహబూబాబాద్ జిల్లా ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలిపించి పార్లమెంటుకు పంపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు గెలిపించి సోనియా గాంధీ రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎంపీ బలరాం నాయక్ బహుమతిగా ఇద్దామన్నారు.

# బిజెపి ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించండి

### కవులు, సాహిత్యకారుల మీద
### దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి
### నిరసన ధర్నాలో వివిధ సంఘాల నాయకుల పిలుపు



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్: ప్రజాస్వామ్య భారతదేశంలో బావ ప్రకటన స్వేచ్ఛను హరించి వేస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపి దాని అనుబంధ సంస్థల ఫాసిస్టు విధానాలను దేశంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీలో లౌకిక విలవలు – సాహిత్యం అనే అంశంపై జరిగిన సదస్సులో పాల్గొన్న సాహిత్యకారులు, కవులు, ప్రొఫెసర్లు, కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీతలైన కాత్యాయని విద్మహే, పసునూరి రవీందర్, అంపశయ్య నవీన్, మెర్సీ మార్గరెట్, నందిని సిద్ధారెడ్డి, ఖాదర్ మొయినోద్దీన్, లక్ష్మినర్సయ్య, యాకూబ్, అన్వర్, నాళేశ్వరం శంకరం, రూపారుక్మిణి, అనిశెట్టి రజిత, బన్నా ఐలయ్య, స్కైబాబా, కె ఆనందాచారి, సౌధా అరుణ, బమ్మిడి, భూపతి వెంకటేశ్వర్లు, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, మచ్చ దేవేందర్, తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య తదితర ప్రముఖులపై హిందూ మతోన్మాద మూకలు విచక్షణారహితంగా తిట్టి, భౌతికంగా దాడులు చేయడంపై హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద సోమవారం జరిగిన నిరసన ధర్నాలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, డాక్టర్ జిలకర శ్రీనివాస్, సాయిని నరేందర్, ప్రొఫెసర్ సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, న్యూ డెమోక్రసీ నాయకులు నున్న అప్పారావు, ప్రజాస్వామ్య రచయితల వేదిక నాయకురాలు అనిశెట్టి రజిత, జైసింగ్ రాథోడ్, మార్క శంకర్ నారాయణ, సోమ రామమూర్తి, సిపిఎం జిల్లా అధ్యక్షులు బొట్ల చక్రపాణి, కొండ్ర నర్సింగరావు లు మాట్లాడుతూ బావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా చేస్తున్న మతోన్మాద బిజెపినీ దాని అనుబంధ సంఘాలులను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.మతోన్మాదులు, అల్లరి మూకలు, బిజెపి అనుబంధ నాయకులు సాహిత్యకారులు, కవుల మీద దాడి చేయడం హేయమైన చర్య అని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పోరు గడ్డ తెలంగాణలో ఇలాంటి మతోన్మాద దాడులకు తావు లేదని, మతోన్మాద బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని అందుకోసం తెలంగాణలోని ప్రగతిశీలవాదులు, ప్రజాస్వామ్య శక్తులు గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. దాడి వెనుక స్వభావాన్ని ప్రగతిశీలవాదులు అర్థం చేసుకోవాలని, బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు వారు అనుకున్న సామాజిక నిర్మాణంలో బాగంగా ఇలాంటి దాడులు జరుగుతున్నాయని, సమైఖ్యంగా ఉన్న ప్రజలను విచ్ఛిన్నం చేయడం కోసమే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజల నిజమైన సమస్యలను, ఆర్థిక అసమానతలను రూపుమాపి ప్రజల సర్వతోముఖాబివృద్ధికి కృషి చేయాల్సిన బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి పబ్బం గడుపుతుందని ఉద్దేశ్యపూర్వకంగానే దేశంలో ప్రగతిశీలవాదులు, ప్రజాస్వామికవాదులు, దళితులు, ఆదివాసులపై దాడులు చేస్తూ బహిరంగంగా అత్యాచారాలు చేస్తూ హత్యలు చేస్తున్నారని అన్నారు. మాదిగలను మతోన్మాద పార్టీ అయిన బిజెపికి తాకట్టు పెట్టిన మంద కృష్ణ మాదిగ మాదిగలపైనే ఇలాంటి దాడులు జరుగుతుంటే సమాధానం చెప్పాలని, మంద కృష్ణతో పాటు వరంగల్ పార్లమెంటు నుండి పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ లు ఈ దాడులకు బాధ్యత వహించాలని అన్నారు. ఈ నిరసన ధర్నాలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, సమూహ కన్వీనర్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, కవి, విమర్శకులు, చరిత్రకారులు ప్రొఫెసర్ సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, విముక్త చిరుతల కక్షి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కార్యనిర్వహక అధ్యక్షులు మచ్చ దేవేందర్, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మార్క శంకర్ నారాయణ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ సోమ రామమూర్తి, భారత్ బచావో నాయకులు జైసింగ్ రాథోడ్, జి. సోమయ్య, రాజ్ మహ్మద్, మాధార్ సాహెబ్, డోరి రాజయ్య, దళిత బహుజన బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, ప్రజా ఫ్రంట్ నాయకురాలు రమాదేవి, ప్రజాస్వామ్య రచయితల వేదిక నాయకురాలు అనిశెట్టి రజిత, రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, చైతన్య మహిళా సంఘం జె. కళ, అనిత, సిపిఎం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల చక్రపాణి, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి సారంగపాణి, జయంత్, ప్రవీణ్, రైల్వే జాక్ నాయకులు కొండ్ర నరసింగరావు, నాగపురి రాజయ్య, బి.సి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు, బి.ఎస్.పి నాయకులు కన్నం సునీల్, న్యాయవాదులు జె జె స్వామి, ఎగ్గడి సుందర్ రామ్, కూనూరు రంజిత్ గౌడ్, సారంగపాణి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు సదానందం, ప్రజా కవి యోచన, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు నన్నెబోయిన తిరుపతి యాదవ్, జగపతిరావు, బిళ్ళ సుబ్బారావు, వివిధ సంఘాల నాయకులు ఐతం నగేష్, కన్నాల రవి, ఉప్పలయ్య, కుమారస్వామి, అర్జున్, తెలంగాణ కొమరయ్య, కేడల ప్రసాద్, భాసిత్, వద్దెబోయిన శ్రీనివాస్, కొమ్ముల కరుణాకర్, మాధాసి సురేష్, భద్రయ్య, మోరే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోపాకుల చెరువు శిఖం భూమి ఆక్రమణ...!

### పట్టించుకోని సంబంధిత అధికారులు
### శిఖం భూమిని పరిశీలించిన
### గిర్దావర్ స్వామి, ఐబి ఏఈ సురేష్

చెన్నారావుపేట ఏప్రిల్ 29 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామ శివారులోని కోపాకుల చెరువు శిఖం భూమి రోజురోజుకు ఆక్రమణకు గురవుతుంది. ఆక్రమణకు గురికాకుండా అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బహటంగా వినిపిస్తున్నాయి. గ్రామ శివారులోని కోపాకుల చెరువు శిఖం భూమిని ఓ రైతు అక్రమంగా ఆక్రమించుకొని ఇటీవల మొక్కజొన్న పంటను సాగు చేశాడు. ఆ పంట చేను పక్కనే ఉన్న చెరువు శిఖం భూమిలో ఉన్న పెద్ద పెద్ద రాళ్లను ఇటాచి సహాయంతో తొలగించి చదును చేస్తూ అక్రమంగా ఆక్రమించుకుంటున్నాడని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు తెలిపారు. చెరువు శిఖం భూమి రోజురోజుకు అన్యాక్రాంతమవుతుందని సంబంధిత ఐబి, రెవెన్యూ అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కోపాకుల చెరువు శిఖం భూమి అక్రమంగా ఆక్రమించుకున్న వారి పై తగిన చర్యలు తీసుకొని చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురికాకుండా చుట్టూ హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



కోపాకుల చెరువు ఆక్రమణకు గురవుతుందని వాట్సప్ గ్రూపుల్లో గ్రామస్తులు కొందరు ప్రచారం చేయడంతో తహసిల్దార్ ఫణి కుమార్ స్పందించి గిర్ధావర్ స్వామిని చెరువు శిఖం భూమిని పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన ఐబి ఏఈ సురేష్ తో కలిసి కోపాకుల చెరువు శిఖం భూమిని పరిశీలించినట్లు తెలిపారు. చెరువు శిఖం భూమిని ఆక్రమించుకుంటే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురైంది వాస్తవమేనని ఆక్రమించుకున్న వారికి నోటీసులు అందించి తగు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.







## చెక్ పోస్ట్ పరిశీలించిన పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలీబన్. ఎ.

గీసుగొండ ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్ సూర్య )పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గీసుగొండ మండలం కొమ్మాల వద్ద స్టాటిస్టికల్ సర్వెలెన్స్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను వరంగల్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలీబన్. ఎ. సోమవారం పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద ఎస్ఎస్టి ఆధ్వర్యంలో కొనసాగుతున్న తనిఖీ ప్రక్రియ వివరాలను అధికారు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రియాజుద్దీన్, ఇతర అధికారులు, ఎస్ఎస్టీ బృందం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బుద్ధారం మాజీ ఎంపీటీసీ గండ్ర భీమారావు మృతి



గణపురం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: బుద్ధారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు గండ్ర భీమా రావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. భీమారావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గణపురం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ లో 10 వ తరగతి 2004-05 పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం అపూర్వంగా నిర్వహించారు., ఈ కార్యక్రమం లో గురువులని పూలు చల్లుతూ వేదిక పైకి ఆహ్వానించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన అప్పటి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులురిటైర్డ్ ఉపాధ్యాయులు నరహరి మధుసూదన్ రెడ్డి, శాస్త్రి పాఠశాల హెడ్ మాస్టర్ అశోక్ కుమార్, సారయ్య , సత్యనారాయణ రావు, రాజి బాపు, సుధాకర్, సాంబయ్య, పట్టాభి గణపతి , శ్రీధర్, సంపత్ , సదాశివుడు లతో పాటు చదువుకున్న సుమారు 63 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన వారిలో పొనగంటి సతీష్ , దొంగల నవీన్ రెడ్డి, యాషం రాజేష్, బీరెల్లి రాజు, గరిగెల రాజు కుమార్, అల్లం వేణు, వేల్పుగొండ శ్రీనివాస్, చుక్క రాము, శైలజ , స్రవంతి, జ్యోతి, స్వప్న, హసీనా , అర్చన , కంచర్ల కుమార్, ఎర్ర కుమార్, దండు సుమన్ తదితరులున్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వడ్డూరి కుమారస్వామి



చెన్నారావుపేట ఏప్రిల్ 29 (సూర్య మేజర్ న్యూస్): వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన దళితరత్న వడ్డూరి కుమారస్వామి మాదిగను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపయ్య మాదిగ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కుమారస్వామి గత కొన్ని సంవత్సరాల నుండిఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం జరుగుతున్న అనేక పోరాటాలలో పాల్గొనిమాదిగ ప్రజలను చైతన్యవం తం చేయడం జరిగిందన్నారు. అనేక సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లలో జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు దక్కవలసిన నిధులు, నియామకాలు, విద్యా, ఉద్యోగ అవకాశాలు ఎస్సీ లలో ఉన్న కొన్ని వర్గాల ప్రజలకే దక్కడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో80 లక్షలకు పైగా మాదిగ జనాభాకు రాజ్యాంగం ప్రకారం దక్కవలసిన ఫలాలు అందడం లేదన్నారు. అందుకోసం ఎస్సీలలోమాదిగలకు దక్కవలసిన వాటావర్గీకరణ ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. నా సేవలను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకురాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కేదాసి మోహన్ మాదిగలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన పదవికి తప్పకుండా న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.

## మానుకోట ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం



నర్సింహుల పేట ఏప్రిల్ 29 సూర్యా మేజర్ న్యూస్. ఉమ్మడి మండలంలోని దంతాల పెల్లిలో మానుకోట ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు భట్టు నాయక్,మరిపెడ బ్లాక్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ మాట్లాడుతూ మానుకోట పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కొరకు ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిచాలని రూట్ మ్యాప్ ఏర్పరచడం జరిగినది కావున ప్రతి గ్రామ పార్టీ అధ్యక్షులు తమ తమ కార్యకర్తలను ఇంటి ఇంటి ప్రచారానికి సన్నదం చేయాలని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అత్యధిక మెజారిటీ తో గెలిపించే విధంగా ప్రతి గ్రామ పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలతో ప్రతి రోజు ప్రచారం చేస్తూ మరియు రాహుల్ గాంధీని ఈ దేశానికి ప్రధానిని చేయుటకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భాగస్వములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి గురుపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మరియు రాష్ట్ర ఎంపీటీసీల ఫోరమ్ కార్యదర్శి కొమ్మినేని సతీష్, దంతాలపల్లి ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శులు సాధు లింగారెడ్డి,మద్దుల రామిరెడ్డి మండల నాయకులు కసిరెడ్డి నవీన్ రెడ్డి పొన్నోటి బాలాజీ, పి ఎస్ సి ఎస్ చైర్మెన్ సంపేట రాము, దాట్ల మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్,గున్నెపల్లి మాజీ సర్పంచ్ గండి వెంకటనారాయణ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి హరికృష్ణ,యూత్ మండల అధ్యక్షులు బెల్లి సంపత్,మండల నాయకులు గిర్వాణి,కొత్త కొమురెల్లి,కోమటి మురళి ,కడుదుల మహేందర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## మే 3వ తేదీ నుండి పోస్టల్ బ్యాలెట్ పత్రాల స్వీకరణ

జనగామ అర్బన్, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్: వచ్చే నెల 3వ తేదీ నుండి మొదలుకానున్న పోస్టల్ బ్యాలెట్ పత్రాల స్వీకరణ పైన అవగాహన పెంచుకొవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మే, 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు నియోజక వర్గాల వారీగా స్వీకరించనున్న పోస్టల్ బ్యాలెట్ పత్రాల పై మాస్టర్ ట్రైనర్స్ తో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తహసీల్దార్ లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ని ఆర్వో కార్యాలయ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ పత్రాల స్వీకరణకు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పోస్టల్ బ్యాలెట్ పత్రాల స్వీకరణ ప్రక్రియ ను పకడ్బందీగా చేపట్టాలన్నారు అవగాహన కార్యక్రమం లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జడ్పి సి.ఈ.ఓ. అనిల్ కుమార్, తహసీల్దార్ లు, ఉప తహసీల్దార్ లు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న



గూడూరు ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య ): కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న అన్నారు మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ,జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గ ఆదేశాలమేరకు సోమవారం రోజు గూ డూరు మండల పరిధిలో వడ్డరిగూడెం కలకత్తా తండా కోపలతండ చిన్న ఎల్లాపూర్ , గ్రామాలలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఇంటింటి తిరుగుతూ ఎంపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతి తలుపు తడుతూ ఒక్క అవకాశం బలరాం నాయక్ కేంద్రంలో రాహుల్ గాంధీ గారికి ఇచ్చి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారత దేశ అభివృద్ధి తోడ్పడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి గారు, ప్రదీప్ రెడ్డి ,గూడూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి ,గూడూరు మండలం యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు ,జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు, మండలం బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు చంటీ స్వామి, గూడూరు మండల కార్యదర్శి సూర గంగయ్య టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్ మండల నాయకులు డాఓర్సు రాజేందర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు కుంచపు సాంబయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి శంకర్. భాస్కర్ రాజు సూర మల్లయ్య ఓర్సు సూరయ్య సూర స్మృతి ఐలయ్య శివరాత్రి వెంకన్న గూడూరు మండల నాయకులు తదితరులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మతోన్మాద ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలి

### వామపక్ష సామాజిక ఐక్యతను నెలకొల్పాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




చెన్నారావుపేట ఏప్రిల్ 29 (సూర్య మేజర్ న్యూస్): ప్రజలను మభ్యపెట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టే మతోన్మాద ప్రజా వ్యతిరేక పాలకులను ఓడించాలని ఈ క్రమంలో వామపక్ష సామాజిక ఐక్యతను బలవపేతం చేస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) చెన్నారావుపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ మహమ్మద్ గోర్మియా అధ్యక్షతన పాపయ్యపేట గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడారు. పెరిగిపోతున్న ప్రజా సమస్యలతో పాటు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఇందుకు మతోన్మాద బిజెపి మోడీ పాలనే కారణమని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన శాస్తి జరగకపోతే దేశ ప్రజలకు ప్రజాస్వామ్యానికి తీరని హాని కలుగుతుందన్నారు. ప్రధానంగా మత సామరస్యం దెబ్బతిని మత కల్లోలాలు చెలరేగి నియంతృత్వం విలయ తాండవం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్ష సామాజిక శక్తులు అప్రమత్తమై దేశ ప్రజలను ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన గురుతర బాధ్యత నెలకొన్నదని ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) ఒక నికరమైన రాజకీయ విధానంతో ముందుకు సాగుతున్నదని వరంగల్, నల్గొండ, చేవెళ్ల పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తూ బిఎల్ఎఫ్ భాగస్వామ్య పక్షాలు పోటీ చేస్తున్న స్థానాలకు మద్దతునిస్తూ మిగతా చోట్ల మతోన్మాద ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించే విధంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు ఎక్కడికి అక్కడ నిర్మాణయుతంగా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో యూపీఎన్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, మండల కార్యదర్శి జన్ను రమేష్, మండల కమిటీ సభ్యులు మొర్రి శ్రీను, రాజిరెడ్డి, హచ్యా, వెంకట్ రెడ్డి, శోభ, చంద్రు, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి అత్యంత ప్రమాదకారి ప్రధాని మోదీ

### దేశాన్ని కాపాడేందుకే కాంగ్రెస్ కు మద్దతు

### సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ

### బీజేపీకి ఓటు వేస్తే ఆత్మహత్యా సదృశ్యమే

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




హనుమకొండ టౌన్, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ : రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకారి ప్రధాని నరేంద్రమోదీ అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. సీపీఐ బలపరచిన వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ హంటర్ రోడ్ లోని డి. కన్వెన్షన్ హాల్ లో సోమవారం వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ ఈడీ, సీబీఐ, ఐటి, జ్యుడీషియరీ లాంటి వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని తన మాట వినని ఇతర పార్టీల నాయకులను మోదీ జైలుకు పంపిస్తున్నాడని అన్నారు. మరోవైపు మోదీ అధికారంలోకి వచ్చాక ఆర్థిక నేరగాళ్లు పెరిగిపోయారని, 2014 నుండి పదేళ్ల కాలంలో 29 మంది ఆర్థిక నేరగాళ్లు పది లక్షల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టారని అన్నారు. ఈ ఆర్థిక నేరగాళ్లలో ముస్లింలు ఎవరూ లేరని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ హోల్ సేల్ గా అమ్మకానికి పెట్టాడని, మోడీ హయాంలో అంబానీ, ఆదానీ ప్రపంచ కుబేరులుగా మారారని అన్నారు. కాంగ్రెస్ వస్తే మంగళ సూత్రాలు మిగలవని మాట్లాడే హక్కు మోదీకి లేదని, తన భార్య మంగళ సూత్రాలనే గౌరవించని మోదీకి ఇతరుల గురించి ఎందుకని ప్రశ్నించారు. మోదీ తో చీకటి దోస్తానా వల్లనే రాష్ట్రంలో కేసీఆర్ ఓడిపోయారని, కమ్యూనిస్టులను దూరం పెట్టి కేసీఆర్ ప్రజలకు దూరం అయ్యారని అన్నారు. కేసీఆర్ నయవంచకుడని, తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసగించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల తరువాత బీజేపీ లో చేరతారని తలకాయ ఉన్న వారెవరూ మాట్లాడరని, ఆయనకు ఆ అవసరమే ఉండదని అన్నారు. తాము దేశ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తే ఆత్మహత్యా సదృశ్యమే అవుతుందని చెప్పారు. మోదీకి అధికార దాహం ఎక్కువగా ఉంటుందని, దేశాన్ని తన పదవి కోసం కార్పరేట్ శక్తులకు తాకట్టు పెట్టేందుకు కూడా వెనుకాడడం లేదని అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం వదులుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ విశ్వాస ఘాతకానికి నిదర్శనం అని,కమ్యూనిస్టులను మోసం చేసిన కేసీఆర్ ఇక లేవలేడని చెప్పారు. గతంలో సీపీఐకి ఉన్న ఒక్క ఎమ్మెల్యేనూ లాక్కున్నాడని, మునుగోడు ఉప ఎన్నికలలో తాము మద్దతు ఇచ్చినా మోసం చేశారని విమర్శించారు. ప్రజల తరుపున నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని, తాము పోటీ చేయకున్నా దేశాన్ని ముందుకు నడిపించేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నామని చెప్పారు.మాజీ ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత తనదే అన్నారు.ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఉద్ఘటించారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదిలంగా ఉంటుందని, ఎరుపుకు మరణం లేదని అన్నారు. తాను కూడా వామపక్ష భావజాలంతోనే పెరిగానని,సీపీఐ, సీపీఎం లే తనను రాజకీయంగా నిలబెట్టాయని చెప్పారు. నేడు దేశానికి మోదీ రూపంలో పెను ప్రమాదం పొంచి ఉందని, తప్పుదారిన బీజేపీకి ఓటు వేస్తే పేదల బతుకులు ఆగం అవుతాయని అన్నారు. లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మహిళగా 40 ఏళ్ల తర్వాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే పోటీ చేసే అవకాశం వచ్చిందని కావ్య అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని మోడీ మారుస్తామని అంటున్నారని, అందుకే బీజేపీ అధికారంలోకి రావద్దని అన్నారు. రాజ్యాంగాన్ని, లౌకిక వాదాన్ని కాపాడే కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. కేయూలో నిన్న జరిగిన మేధావులు రచయితల సభపై మతోన్మాద శక్తులు దాడి చేశారని, రేపు మళ్లీ అధికారంలోకి వస్తే ఇదే పరిస్థితి అంతటా ఎదురవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎర్రజెండ ఎర్రజెండ ఎన్నియలో ఎర్రెర్రనిదీ జెండ ఎన్నీయలో అంటూ పాట పాడి ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, బి. విజయ సారథి, టి.వెంకట్రాములు,టి.విశ్వేశ్వర రావు, జిల్లాల కార్యదర్శులు సి హెచ్ రాజారెడ్డి, కె. రాజ్ కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్ ,మండ సదాలక్ష్మి,ఎన్.అశోక్ స్టాలిన్, బీఆర్ లెనిన్, పి. సుగుణమ్మ, షేక్ బాష్ మియా, మద్దెల ఎల్లేష్, పనాస ప్రసాద్, బుస్సా రవీందర్, దండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మానవ హక్కుల దినోత్సవం నిర్వహించాలి

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి



గణపురం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 30న మానవ హక్కుల దినోత్సవం నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో గణపురం తాసిల్దార్ మురళీధర్ రావు కు సోమవారంవినతి పత్రం అందజేశారు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల పరిధిలోని గ్రామాల్లో దళితుల స్థితిగతులు నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు కుల వ్యవస్థ లేకుండా చేయడం కోసం ప్రతి నెల 30న మానవ హక్కుల దినోత్సవం నిర్వహించాలని దళితులను చైతన్యవంతులు చేయడానికి ప్రభుత్వ పథకాలు వారి హక్కులు తెలుసుకోవడం కోసం అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని కుల మతాలకతీతంగా అవగాహన కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ దేవేందర్ అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు దూడపాక శ్రీనివాస్ చిలువేరు ఉదయాకర్ లు పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టం ఆగమయింది..!!

### పండించిన పంట ఇంటికి రాలే

### కళ్ళముందే కాలిపోయిన పంట

### కాపాడలేక కన్నీరు పెట్టుకున్న రైతన్న

### అలుముకున్న కరువు కోరలు,

### ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

బయ్యారం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన రెడ్యా తండ గ్రామ శివారు పంట పొలాల్లో సంభవించిన అగ్ని ప్రమాదం రైతు కంట కన్నీరు మిగిల్చింది.రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్ళముందు అగ్నికి ఆహుతి అవుతుండగా కాపాడుకునే లోపే పూర్తిగా పంట కాలి బూడిదయిందని బోరున విలపిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు ఎండకు ఎండి, వానకు తడిసి, తిండి, తిప్పలు లేక పంటను ప్రాణంగా పండించి ఇంటికి తీసుకోని వచ్చే దశలో ఇంతటి ఘోరం జరుగుతుందని అనుకోలేదని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.అగ్ని ప్రమాదంలో బాణోత్ భీమా అనే రైతు రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న శ్రీ గంధం మొక్కల తో పాటుగా, మరో రైతు బాణోత్ రాంకోటికి చెందిన మూడు ఎకరాల మొక్కజొన్న పంట అగ్ని కి పూర్తిగా ఆహుతి అయ్యిందని,వీటితో పాటుగా రెండు వ్యవసాయ బోర్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి, సుమారు మూడు లక్షల మేర ఆస్థి నష్టం జరిగిందని బాధిత రైతులు అంటున్నారు. కష్ట పడి పండించిన పంట అగ్నికి ఆహుతి అవ్వడంతో బాధిత రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.





## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# త్వరితగిన పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (20), ఇతర శాఖలకు సంబంధించినవి 8, మొత్తం 28 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి స్వీకరించారు ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి, డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి ఎం సివిల్ సప్లయి



రాంపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చందర్, డిడబ్ల్యూఓ స్వర్ణలత లీనినా, ఎల్ డిఎం రాజ్ కుమార్, డిఈఓ పాణిని, డిసిఓ సర్దార్ సింగ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 130 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

### 9 మందిని అరెస్టు.... 6 గురిపై కేసు నమోదు

### ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి

గూడూరు ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య): గుడుంబా స్థలాలపై దాడులు చేసి 130 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసినట్లు గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం విలేకరులతో గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి మాట్లాడుతూ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యం లో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం లోని గిర్ణి తండా, అమీనపురం, ఎన్టీఆర్ నగర్, కట్టు కలువ తండా, బ్రహ్మం గారి గుడి తండా గ్రామాల్లో





వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ మహబూబాబాద్, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలసి జాయింట్ రైడ్స్ నిర్వహించడం జరిగిందని ఈ దాడులలో 9 కేసులు నమోదు చేసి, 6 మందిని అరెస్టు చేయడం జరిగింది, 130 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 3600 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని. ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ సిఐ నాగేశ్వర్ రావు, టాస్క్ ఫోర్స్ సీఐ నీరజ, గూడూరు సీఐ భిక్షపతి, ఎస్సైలు రాజేశ్వరి, రజిత, కిరీటి సిబ్బంది పాల్గొన్నారు అని ఆయన అన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజి కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి

### కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

వేలేరు ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : మండల కేంద్రనికి చెందిన 50 మంది నాయకులు వివిధ పార్టీల నుండి మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి , వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా.కడియం కావ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం ా ఉంటుందని తెలిపారు. దేశంలో అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఉందన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో కి తీసుకువెళ్లి, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్టీ లో చేరిన ముఖ్య నాయకులు సంపత్ రెడ్డి, చంద్రమౌళి, రాజయ్య, మహిపాల్ మల్లయ్య, అనిల్, తదితరులు పార్టీ లో చేరారు.

### మానవ హక్కుల దినోత్సవాన్ని జరపాలని వినతి



చిట్యాల, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్: అంటరాని తనం మూఢనమ్మకాలు, కుల మతాలకు అతీతంగా కలిసి ఉండాలని ప్రతి నెల 30న మానవ హక్కుల దినోత్సవాన్ని జరిపించాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ ఖాజా మొయినుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య మాట్లాడుతూ గ్రామాల్లో గతంలో అధికారులు మానవ హక్కుల దినోత్సవం జరిపించేదని ఇప్పుడు కూడా జరుపాలని కోరారు. అధికారులు గ్రామాల్లోకి వెళ్లి ప్రతి నెల 30న మానవ హక్కుల దినోత్సవం జరిపించాలని దళిత కాలనీ లో సహాపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నే యుగేందర్, గుర్రపు రాజేందర్, పుల్ల ప్రతాప్ లు పాల్గొన్నారు.

### బహిరంగసభకు బయలుదేరిన బిజెపి కార్యాకర్తలు



ఖానాపూర్ ఏప్రిల్ 29, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంనికి చెందిన బిజెపి కార్యకర్తలు మహాబాద్ పార్లమెంట్ పరిధిలో మహాబాద్లో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డ ముఖ్య అతిధిగా పాల్గొనే బహిరంగా సభకు బయలుదేరిన భారతీయ జనతా పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన ఖానాపూర్ భాజపా శ్రేణులు, ఈ కార్యక్రమం లో మండల ఇన్చార్జి తడుక అశోక్ గౌడ్,కార్యకర్తలు మండల ప్రధాన కార్య దర్శి జల్లి మధు, లింగ బత్తుల యక సాయన్న అతిక కుమార్ స్వామి, నార్లపురం పాపయ్య, శోభన్,శ్యామ్, కిరణ్, కళ్యాణి,వెంకటేష్ సమామల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దళితులకు న్యాయం

**బి.ఆర్.ఎస్ పార్టీ బిజెపికి ఏజెంట్**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**దళితులకు ద్రోహం చేసిన వ్యక్తి మందకృష్ణ**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించండి**

**రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరిగారి ప్రితమ్**




గీసుగొండ ఏప్రిల్ 29: (మేజర్ న్యూస్ సూర్య ): మండలం లోని కొనయామాకుల వద్దనున్న పిఎస్ఆర్ గార్డెన్లో వరంగల్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళితుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు .కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బిజెపికి ఏజెంట్ గా పనిచేస్తుందని, బిజెపికి ఏజెంట్ గా మందకృష్ణ మాదిగ పనిచేస్తున్నారని ఆరోపించారు ,బిఆర్ఎస్ ,బిజెపి నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ,సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రేవూరి అన్నారు. కేంద్రంలో బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బిజెపి ప్రమాదకర ధోరణి అవలంబిస్తుందని, దళితులు ముస్లింలు ,క్రిస్టియన్ల పై దాడులు చేస్తున్నారని ఆరోపించారు ఎస్సీ వర్గీకరణ బీజేపీతో సాధ్యం కాదని ,సుప్రీంకోర్టు ద్వారా కాంగ్రెస్ పార్టీతోనే వర్గీకరణ జరుగుతుందన్నారు. మందకృష్ణ జాతికి ద్రోహం చేశాడని, మందకృష్ణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కాదని, ఆర్ఎస్ఎస్ కార్యకర్తని మండిపడ్డారు. ప్రజలకు న్యాయం జరగాలంటే రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ మాట్లాడుతూ ఎంపి అభ్యర్థి కడియం కావ్యను గెలిపిస్తే నే దళితులకు న్యాయం జరుగుతుందని , బిజెపి, బి ఆర్ ఎస్ మాటలు నమోద్దని అన్నారు.కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ,వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మోలుగూరి బిక్షపతి ,ప్రొఫెసర్ గాదె దయాకర్ ,ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ రామకృష్ణ ,వైస్ చైర్మన్ దుపాకిసంతోష్ , దళిత సంఘం నాయకులు, పరకాల నియోజకవర్గం లోని దళిత సంగం నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.






## బిజెపిలో చేరిన చల్ల నారాయణరెడ్డి

**పార్టీలోకి ఆహ్వానించిన కేంద్ర మంత్రులు**



కాటారం, ఏప్రిల్ 29, మేజర్ సూర్య న్యూస్; లోక్ సభ ఎన్నికల ముందు పెద్దపల్లి రాజకీయాల్లో కీలక పరిణామం చోట్ల చేసుకుంది. పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి బిజెపి పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా . మరుగన్ పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిని చేసేందుకు ఒక బిజెపి కార్యకర్తగా తాను పని చేస్తానని పేర్కొన్నారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, భూపాలపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేష్ నాయక్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చిట్యాల, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1994–95 పదవ తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా పని చేసిన స్వర్గీయ సంపెల్లి భీమారావు విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం చదువు నేర్పిన గురువులకు, తన తోటి మిత్రులు మృతి చెందగా వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో చదువు నేర్చుకున్నప్పటి నుండి వారి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ పాఠశాల అభివృద్ధికి పాటు పడదామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తోటకూరి భాస్కర్, గుర్రపు తిరుపతి, ఆకుల రమేష్, క్యాతం రాజేందర్, మడికొండ శ్రీనివాసరావు, బుర్ర తిరుపతి, శారద, ఆశ జ్యోతి, కళావతి, మమత, సరిత, మాధవి, కర్రే మల్లయ్య, ఓనపాకాల రవీందర్, చిలుకల సదానందం, మండల సత్యం తదితరులు పాల్గొన్నారు.